క్లుప్తంగా

శ్మశానవాటికకు రోడ్డు నిర్మించాలి

జమ్మికుంట: మున్సిపల్ పరిధి మోత్కులగూడెం శ్మశానవాటిక రోడ్డు నిర్మించాలని, అధికారుల విచారణలో రోడ్డు కబ్జాకు గురైందనే విషయం తేలిందని రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని సామాజిక కార్యకర్త సిలువేరు శ్రీకాంత్ అన్నారు. ఆదివారం పట్టణంలో మాట్లాడారు. పలుమార్లు ఆర్డీవో, తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేశామని, కబ్జాకు గురైన రోడ్డు నక్ష ప్రకారం నిర్మించాలని డిమాండ్ చేశారు. కొందరు రాజకీయ నాయకుల అండదండలతో రెవెన్యూ అధికారులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం


మాట్లాడుతున్న మర్రి వెంకటస్వామి

గన్నేరువరం: సమసమాజ స్థాపనకు పేదల పక్షాన, ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తోందని పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. మండలంలోని గునుకులకొండాపూర్‌లో ఆదివారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రశ్నించే గొంతుకగా ప్రజా సమస్యలపై ఉద్యమ పోరాటాలు చేస్తున్న సీపీఐకి ప్రజలు అండగా ఉండాలన్నారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ కల్పన, పెన్షన్ల పెంపు, రైతుల రుణమాఫీ తదితర హామీలను నెరవేర్చాలని లేదంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

గ్రామశాఖ ఎన్నిక

సీపీఐ గ్రామ కార్యదర్శిగా చెరుకు ఆంజనేయులు, సహాయ కార్యదర్శులుగా మొలుగూరి సంపత్, ముల్కల పవన్, కోశాధికారిగా కూన కిష్టయ్య, కార్యవర్గసభ్యులుగా కొర్వి చంద్రయ్య, చొక్కాల రాజు, చొక్కాల సురేశ్ నియామకమయ్యారు. అఖిల భారత యువజన జిల్లా అధ్యక్షుడు బోనగిరి మహేందర్, సీపీఐ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, కార్యకర్తలు కొమురయ్య, తిరుపతి, సంపత్, కూన రవి, పోచయ్య, రాములు, భాస్కర్, ఒదయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో ఆదివారం మే డే పోస్టర్‌ను సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆవిష్కరించారు. గ్రామాల్లో మే 1న కార్మికులు జెండా ఆవిష్కరించి మండల కేంద్రంలో జరిగే వేడుకలకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదానందం, బాదుల్లా, కుమార్, పరమేశ్, శ్రీనివాస్, లక్ష్మణ్, కొమురయ్య పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళి


నివాళి అర్పిస్తున్న పాస్టర్లు, తదితరులు

చొప్పదండి: పట్టణంలోని హోలీషాలోం చర్చి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. చర్చి బిషప్ డా గుండేటి శాంతికుమార్, చర్చి సభ్యులు మృతులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కరీంనగర్: ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో మే 15 నుంచి 18వరకు జరుగనున్న ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదంచేయాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వలీ ఉల్లా ఖాద్రీ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగిన ఏఐవైఎఫ్ జిల్లా కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.

దారులన్నీ గులాబీమయం

- భారీగా తరలిన కార్యకర్తలు, అభిమానులు
- స్తంభించిన ట్రాఫిక్, నిలిచిన వాహనాలు



గులాబీ మయంగా హుజూరాబాద్‌లో అంబేద్కర్ చౌరస్తా, శంకరపట్నం: కేశవపట్నంలో కేక్ కటింగ్


ఇల్లందకుంట: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూరాబాద్: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. బస్సులు, ట్రాక్టర్లు, జీపులు, ఎడ్లబండ్ల మీద సభకు బయలుదేరారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నేతృత్వంలో పట్టణం బీఆర్ఎస్ జెండాలతో గులాబీమయంగా మారింది. పెద్ద ఎత్తున వాహనాలు రావడంతో చిన్నపాపయ్యపల్లి గ్రామ శివారులో కరీంనగర్–వరంగల్ ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. మీటింగ్‌కు వెళ్లే ప్రాంతానికి ఐదుకిలోమీటర్ల దూరంలోనే ట్రాఫిక్ డైవర్షన్ పెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

జమ్మికుంట: పట్టణం, మండలంలోని గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, ప్రజలు సభకు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. పట్టణం, గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

మానకొండూర్: మానకొండూర్ నుంచి గట్టుదుద్దెనపల్లి వరకూ నేషనల్ హైవే పనులు జరుగుతుండగా గట్టుదుద్దెనపల్లి కాకతీయ కాలువ వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటంతో కొంత ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, బోధన్, కోరుట్ల, సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల నుంచి వచ్చేవారు వాహనాలను మానకొండూర్ శివారులోని ముంజంపల్లి, ఈదులగట్టెపల్లి, చెంజర్ల శివారులో ఆగి తమ వెంట తెచ్చుకున్న భోజనం తిని సభకు బయలు దేరారు. భారీ వాహన శ్రేణితో రోడ్డు గులాబీమయంగా మారింది.

చిగురుమామిడి: మండలంలోని గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండాలను ఎగురవేసి ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో గులాబీ జెండాలతో నాయకులు సభకు తరలి వెళ్లారు. చిగురుమామిడి బస్టాండ్ ఆవరణలో పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి జెండా ఊపి కాన్వాయ్‌ను ప్రారంభించారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ కేక్‌కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వాహనాల్లో మాజీ జెడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చౌదమల్ల వీరస్వామి, తదితరులు వరంగల్ సభకు తరలివెళ్లారు.

సైదాపూర్: మండల కేంద్రంలో పార్టీ జెండావిష్కరించారు. బహిరంగ సభకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

ఇల్లందకుంట: కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని బీఆర్‌ఎస్ కనగర్తి గ్రామ ఉపాధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు అన్నారు. గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలకు ఇచ్చినహామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందదన్నారు. అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున సభకు తరలివెళ్లినట్లు తెలిపారు. గత గ్రామ అధ్యక్షుడు బండి రవి అనారోగ్యంతో మృతిచెందగా రెండు నిమిషాలు మౌనంపాటించారు.

రామడుగు: రామడుగు సింగిల్ విండో అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సభకు తరలివెళ్లారు. గ్రామాగ్రామాన పార్టీ జెండా ఎగరవేసి టపాసులు పేల్చారు.

గంగాధర: మండలం నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. సభకు వెళ్లడానికి ముందు గ్రామాల్లో పార్టీ జండా ఆవిష్కరించారు.


చిగురుమామిడి: గాగిరెడ్డిపల్లి నుంచి..


రామడుగు: గోలిరామయ్యపల్లి నుంచి..


గంగాధర నుంచి..


బడిబాట కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి ప్రభాకర్‌రావు

బడిబాట

గంగాధర: మండలంలోని ఐదు గ్రామాల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆదివారం విద్యావాహిని వాహనం ద్వారా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గర్శకుర్తి, కాసారం, తాడిజర్రి, రంగరావుపల్లి, హిమ్మత్‌నగర్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, ప్రభుత్వం అందిస్తున్న సేవలను మండల విద్యాధికారి ప్రభాకర్‌రావు ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఒప్పందం ప్రకారం టిడ్‌ఎడ్ తరగతులు, ఒలింపియాడ్ క్లాసులు, ఉచిత సమ్మర్ క్యాంపులు ట్రిబుల్ ఐటీ, బిటెక్‌లో రీయంబర్స్ మెంట్ సౌకర్యం ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శశికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం


పారాయణం చేస్తున్న సభ్యులు

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ సీతారామచంద్రస్వామి ఆలయంలో చొప్పదండికి చెందిన సాయి మహిళా సేవా సమితి సభ్యులు ఆదివారం హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. గ్రామస్తులతో కలిసి షిరిడి సాయి భజన మండలి సభ్యులు సంకీర్తనలు చేశారు. కార్యక్రమంలో దండె లావణ్య, దూస లావణ్య, స్వతంత్ర భారతి, దండె జమున, రమాదేవి, కావ్య, లత, భారతి, మంజుల, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీలకు తీవ్ర పోటీ

వీణవంక: కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు అధిష్టానానికి సవాల్‌గా మారాయి. ప్రభుత్వం అధికారంలో ఉండటంతో కొన్ని గ్రామాలలో ఆశావహుల నుంచి తీవ్ర పోటీ నెలకొంది. నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఇటీవల మండల కమిటీ అధ్యక్షులను నియోకవర్గ వ్యాప్తంగా ప్రకటించారు. వీణవంక మండల అధ్యక్షుడిగా ఎక్కటి రఘుపాల్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన వెంటనే గ్రామ కమిటీలపై ప్రత్యేక దృష్టి చాధించారు. గ్రామాలలో పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయడానికి తనదైన శైలిలో కృషి చేశాడు. మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా ఇప్పటి వరకు 21 గ్రామాలలో కమిటీలను పూర్తి చేశారు. మిగిలిన ఐదు గ్రామాలు నర్సింగాపూర్, వల్భాపూర్, కోర్కల్, లస్మక్కపల్లి, ఘన్ముక్కులలో తీవ్ర పోటీ నెలకొనడంతో రెండు నెలలుగా పెండింగ్‌లో పెట్టారు. గ్రామ అధ్యక్షుడిగా నేనంటే నేను అంటూ పలువురు పోటీకి దిగడంతో వారికి నచ్చజెప్పడం తలనొప్పిగా మారింది. వల్భాపూర్, లస్మక్కపల్లి, ఘన్ముక్కుల, కోర్కల్ గ్రామాలలో ఇద్దరి చొప్పున పోటీ నెలకొంది. పోటీ వద్దని నచ్చజెప్పినా ఎవ్వరూ వినకపోడంతో ప్రణవ్‌కు ఎక్కటి రఘుపాల్‌రెడ్డితో పాటు సీనియర్ నాయకులు ఫిర్యాదు చేశారు. నర్సింగాపూర్‌లో మాత్రం ఇంకా కమిటీ అధ్యక్షుడిపై నిర్ణయం తీసుకోలేదని తెలిసింది. ఈ గ్రామాలలో ఆధిపత్య పోరు ఉండటంతోనే కమిటీలు వాయిదా పడినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రణవ్ కూడా ఆధిపత్యపోరుపై కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇప్పటికే నియోజకవర్గంలో ప్రణవ్ తన మార్క్ చూపిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. ఇప్పటికైనా అధిష్టానం చొరవ తీసుకొని మిగతా గ్రామాలలో కమిటీలను నియమించాలని కార్యకర్తలు కోరుతున్నారు.

క్రీడాకారుడికి సన్మానం



హుజూరాబాద్: మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన వంతడుపుల రఘు ఇటీవల హిమచల్ ప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్, హైమర్ త్రో విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. త్వరలో సింగపూర్‌లో జరిగే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొననున్నాడు. రఘు స్నేహితులు ఆదివారం శాలువాతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో ప్రతాపరెడ్డి, ప్రవీణ్, జయపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రంజిత్ రెడ్డి, విద్యాసాగర్, సురేష్, సాయికృష్ణ, నాగరాజు, వంశీ, తరుణ్, శివ, స్నేహిత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కరీంనగర్: కురుమ కార్పొరేషన్‌ను సపరేట్‌గా ఏర్పాటు చేయాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి అయిలన్న డిమాండ్ చేశారు. ఆదివారం సంఘ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులాల వారీగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లలో కురుమ కార్పొరేషన్ లేకపోవడం చాలా విచారించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా గల కురుమలకు ఇప్పటికైనా సపరేట్‌గా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని తెలిపారు. జనాభా ప్రాతిపదికన మాకు అన్ని రకాలుగా, అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు బీర్ల బీరయ్య, లచ్చయ్య, రాజు, రాములు, నర్సయ్య, శ్రీనివాస్, బీరయ్య, కర్రె పావని, అక్షయ్, అజయ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

కరీంనగర్‌టౌన్: సంత్ నిరంకారి మిషన్ మానవ్ ఏక్తదివాస్–2025 సందర్భంగా సంత్ నిరంకారి చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు ఆది వారం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఏటా రక్తదానం చేస్తున్న ట్రస్ట్ సభ్యులను మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ నవీన అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను కాపాడేందుకు రక్త దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరా రు.



వీణవంక: మండలంలోని కోర్కల్ గ్రామ చేనేత సహకార సంఘం వద్ద ప్రధాన రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయడం లేదు. సంఘం ఆధ్వర్యంలో రెండు కెమెరాలు బిగించగా కొద్దిరోజులుగా మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఇతరులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సత్యనారాయణ, సంఘం అధ్యక్షుడు, సెల్ నంబర్ : 98492 38817

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

మన్‌కీ బాత్ వీక్షించిన నాయకులు


మన్‌కీబాత్ వీక్షిస్తున్న కృష్ణారెడ్డి, నాయకులు


రామడుగులో బోయినపల్లి ప్రవీణ్‌రావు


హుజూరాబాద్‌లో..

హుజూరాబాద్: ప్రధాని నరేంద్రమోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలోని బీజేపీ 48వ బూత్ అధ్యక్షుడు క్యాస వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు వీక్షించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, నాయకులు రాజు, గంగిశెట్టి ప్రభాకర్, రావుల వేణు, గంగిశెట్టి రాజు, యాంసాని శశిధర్, సబ్బని రమేష్, అంకటి శ్రీనివాస్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, కొలిపాక వెంకటేష్, ఆవుల సదయ్య ఉన్నారు.

జమ్మికుంట: ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలు భారత్‌కు మద్దతుగా నిలుస్తున్నాయని పీఎం నరేంద్రమోదీ మన్ కీ బాత్‌లో అన్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని 178వ బూత్‌లో పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో మహిళ మోర్చా అధికార ప్రతినిధి రమాదేవి నివాసంలో మన్ కీ బాత్ కార్యక్రమం నాయకులతో కలిసి వీక్షించారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని చూసి దేశ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, ముష్కరులకు శిక్ష తప్పదన్నారు. కేసీఆర్ రజతోత్సవ సభ పేరుతో సంబరాలు చేసుకుంటున్నాడు కానీ ఉగ్రవాదాన్ని ఖండించడానికి సమయం దొరకలేదని ఆరోపించారు. కార్యక్రమంలో పట్టణ ఇన్‌చార్జి ప్రవీణ్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాజేందర్, మల్లేశ్, రాజిరెడ్డి, రాజుకుమార్, శివన్న, స్వామి, రవి, గణేష్, ఇటుకాల స్వరూప, ముకుంద సుధాకర్, ప్రవీణ్, రాము, చందు, కేశ స్వరూప, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: మండల కేంద్రంలో బీజేపీ రామడుగు మండల అధ్యక్షుడు రవీందర్ ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమం నాయకులతో కలిసి వీక్షించారు. రంగసాయిపల్లి, రుద్రారం గ్రామాల్లో, పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు నాయకులతో వీక్షించారు. కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు విద్యాసాగర్, జిల్లా యువమోర్చా అధికార ప్రతినిధి సాయికృష్ణారెడ్డి, నాయకులు శ్రీకాంత్‌గౌడ్, జయంత్, శ్రీనివాస్, ఉత్తేజ్, కనకరాజ్, రవీందర్, శ్రీనివాసాచారి, శేఖర్, శ్రీనివాస్, సత్యం పాల్గొన్నారు.

ఎంఎస్సార్‌కు నివాళి


నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇల్లందకుంట: మండలకేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ, ఎమ్మెల్యే మేనేని సత్యనారాయణరావు (ఎంఎస్సార్) వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఎస్సార్ రాజకీయ జీవితంలో ప్రజలకు ఎన్నో సేవలందించారని, గొప్ప విజయాలు సాధించారని, నీతినిజాయితీతో ప్రజల మన్ననలు పొందిన గొప్పనాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు గూడెపు సారంగపాణి, ఉప్పుల శ్రీనివాస్‌రెడ్డి, కనుమల్ల రామకృష్ణ, కనుమల్ల సంపత్, గంగారపు మహేష్, రాజేందర్, అన్నం ప్రవీణ్, వంగ రామకృష్ణ, రమేష్, రాజయ్య, ఎండీ. అజ్గర్‌పాషా, మిట్ట మోహన్‌రావు, గురుకుంట్ల స్వామి, మూడెత్తుల మల్లేశ్, బైరెడ్డి కొండారెడ్డి, బీరయ్య, మల్లయ్య, సాయిరాం, చిరంజీవి,సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, గూడెపు ఓదెలు, రమేష్‌రెడ్డి, జక్కు కుమారస్వామి, సాయి, మారపల్లి వంశీ, రాజశేఖర్, భోగంచిరంజీవి, పుట్ట రాజు, రమేశ్, ముదబోయిన స్వామి, ఉప్పుల మల్లారెడ్డి, మోత్కురి శ్రీనివాస్, ఎండీ గఫుర్ పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో ఏఐసీసీ సెక్రెటరీని కలిసిన నాయకులు


శాలువాతో సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశినికోటి, మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న తదితరులు ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ ఆదివారం హుజూరాబాద్ వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని ఆదివారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ రవి తెలిపారు. పట్టణంలో వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్, జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి రమేశ్, గరిగంటి మధుకర్, తనుగుల గ్రామానికి చెందిన వాసాల వినయ్ మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నామని వివరించారు.



వీణవంక మండలం చల్లూరు, జమ్మికుంట మండలం మడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల 1999-2000 పదో తరగతి విద్యార్థులు


వెన్నెంపల్లి ఉన్నత పాఠశాల 1986-87 పదో తరగతి విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సైదాపూర్: వెన్నెంపల్లి ఉన్నత పాఠశాల 1986–87 పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చాల్లా ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు చెప్పిన టీచర్లను సన్మానించారు. టీచర్లు కొత్త మల్లారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, తిరుపతయ్య, పూర్వ విద్యార్థులు చాడ వెంకట్‌రెడ్డి, కాయిత రాములు, చందా రమేష్, మాడెపు రమేష్, లక్ష్మణ్, వర్ద రాజు, రవి, తిరుపతయ్య, సుధాకర్, జగన్నాధరెడ్డి, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999–2000 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. చదువు చెప్పిన టీచర్లను ఘనంగా సన్మానించారు. అప్పటి హెచ్‌ఎం కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు నరేందర్, రాఘవశర్మ, మోహన్‌రావు, పురుషోత్తం, శ్రీనివాస్‌రెడ్డి అటెండర్ మొగిలి పాల్గొన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో చాణక్య డిగ్రీ కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ రవీందర్ మాట్లాడుతూ.. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్‌రెడ్డి, చిరంజీవి, శివ, కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

జ్ఞాపకాలు 'పది'లం

వీణవంక: మండలంలోని చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999–2000 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 130 మందిలో 9 మంది వివిధ కారణాలతో మృతి చెందగా వారికి నివాళి అర్పించారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి కృషి చేసిన సంపత్, పుల్లారెడ్డి, పల్లెర్ల కిరణ్‌ను అభినందించారు.